క్లుప్తంగా

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ



ఎల్కతుర్తి : మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా ఎస్.విజయ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీఓగా పనిచేసిన తూర్పాటీ సునీత కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో విజయ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈయన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నుంచి బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎక్సైజ్ సీఐగా తాతాజీ



పరకాల : ఎక్సైజ్ సీఐగా తాతాజీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నాటుసారా విక్రయాలు, తయారీవంటి పనులకు పాలుపడితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఎక్సైజ్ ఎస్సైలుగా సులోచన, జ్యోతి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కమలాపూర్ : మండలంలో ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను, వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శుక్రవారం పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ బాలసాని ప్రేమలీల – కుమారస్వామి దంపతుల కూతురు పెరుమాండ్ల కోమల ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని, అలాగే పరకాల వెంకటలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. మర్రిపెల్లిగూడెంకు చెందిన పులి సాంబమూర్తిగౌడ్, కన్నూరుకు చెందిన పెరుక విక్రమ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన పరామర్శించారు.

స్వచ్ఛంద సేవలకు సహకరించాలి

నర్సంపేట : స్థానిక సమస్యలు, స్వచ్ఛంద సేవలకు సహకరించాలని ఏసీపీని పట్టణానికి చెందిన తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ప్రతినిధులు ఏసీపీ కిరణ్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు ఆ సమాఖ్య ప్రతినిధులు స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకుడు కోట డేవిడ్, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, స్వేచ్ఛశ్రీ సంస్థ నిర్వాహకురాలు మైస వసంత, వలంటీర్ రాముసేవక్, తదితరులు పాల్గొన్నారు.

జీపీలో డీపీఓ తనిఖీ

దుగ్గొండి : మండలంలోని బంధంపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) కల్పన శుక్రవారం తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పరిధిలోని నర్సరీని పరిశీలించారు. ఎన్ని బ్యాగుల్లో విత్తనాలు వేశారు, ఇంకా ఎన్ని బ్యాగులు నింపాలనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మండల పంచాయతీ అధికారి మోడెం శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్నాక్స్ అందజేత

పర్వతగిరి : మండలంలోని కొంకపాక గ్రామంలో గల జెడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వరంగల్ వాసవీ క్లబ్ వనిత ప్రతినిధులు శుక్రవారం స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఏ.భిక్షపతి, సీనియర్ ఉపాధ్యాయుడు విశ్వనాథశర్మ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే వారిలో అత్యధికులు పేదలేనని, వారికి స్నాక్స్ అందించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు పుల్లూరు సుమతి, కార్యదర్శి ఆరం జ్యోతి, కోశాధికారి కల్పన, సభ్యులు హైమావతి, అన్నపూర్ణ, రత్నమాల, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకట్రాం నర్సయ్య, కృష్ణమూర్తి, కుమారస్వామి, విశ్వనాథం, వెంకటేశ్వర్లు, సతీశ్, రవీన, లలిత, మమత పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై డీపీఓ, ఎంపీఓకు ఫిర్యాదు

పర్వతగిరి : మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ పంచాయతీ కార్యదర్శిపై డీపీఓ, ఎంపీఓలకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఇస్లావత్‌తండా గ్రామ పంచాయతీలో పని చేస్తున్న రెడ్యకు, అజ్మీర కళకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కొన్నేళ్లుగా పని చేస్తున్న రెడ్యను అవసరం లేదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నల్లచట్టాలను వెనక్కి తీసుకోవాలి

- ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజుగౌడ్
- గ్రామీణబంద్‌కు ఉపాధ్యాయ పోరాటసమితి సంపూర్ణ మద్దతు
- ర్యాలీలు నిర్వహించి నిరసన



కమలాపూర్ : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు

కమలాపూర్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలతో కార్మికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కార్మిక హక్కులను హరించే నల్లచట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జక్కు రాజుగౌడ్ డిమాండ్ చేశారు. గ్రామీణ భారత్‌బంద్ సందర్భంగా ఏఐటీయూసీ, సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హెచ్‌పీసీఎల్, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా లక్షలాది మంది నిరసనలు తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను వెనక్కి తీసుకుందని, కానీ మళ్లీ ఇప్పుడు అదే చట్టాలను తీసుకువచ్చి కార్మికులపై రుద్దాలని చూస్తోందని ఆరోపించారు. కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలని, ప్రతి కార్మికుడిని ప్రభుత్వ కార్మికుడిగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలని, కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం, పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలని, కార్మిక కుటుంబాలకు నివాస స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వాలను గద్దె దించేవరకు కార్మికులు, రైతులు, ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల అధ్యక్షురాలు దేవరాజు లత, సీపీఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు, ఏఐటీయూసీ నాయకులు ధర్ముల రామ్మూర్తి, ఈసంపెల్లి శంకర్, రవి, వంశీ, బాలయోగి, శ్రీకాంత్, చందు, మౌనిక, ఏలియా, చంద్రమొగిలి, ఆటోడ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.


కమలాపూర్ : నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు


ఎల్కతుర్తి : నల్లబ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయులు

రైతులకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాలు

ఎల్కతుర్తి : రైతులకు నష్టం చేకూరే విధంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి రైతులకు సంఘీభావం తెలిపారు. కార్మికులు చేపట్టిన సార్వత్రిక సమ్మెతో పాటు దేశ రాజధానిలో ఉద్యమం చేస్తున్న సందర్భంగా గ్రామీణ భారత్‌బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని కోరారు. విద్యుత్ చట్టం సవరణ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించొద్దని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యావిధానం ఉపసంహరించాలని, ఆదాయ పన్ను, స్లాబులు సవరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూఎస్‌పీసీ జిల్లా, మండల బాధ్యులు రవీందర్, అశోక్, కొమురయ్య, శ్రీదేవి, రవిప్రకాశ్, చంద్రమౌళి, సురేష్, బాబు, పరమేశ్వర్, స్వరూప, సునంద, జ్యోతి పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు : కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన గ్రామీణ సార్వత్రిక సమ్మెలో భాగంగా శుక్రవారం సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. యూఎస్‌ఎఫ్‌ఐ ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతు ప్రకటిస్తూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి


కమలాపూర్ : జాతర పనులను పరిశీలిస్తున్న ఈఓ వెంకట్రావ్


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు, అధికారులు

కమలాపూర్ : మండల కేంద్రంలోని సమ్మక్కగుట్ట వద్ద ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవాదాయశాఖ ఈఓ, జాతర ఇన్‌చార్జ్ వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆయన జాతర నిర్వహణ ఏర్పాట్లు, భక్తులకు కల్పించే వసతులను, జాతర నిర్వహణను పరిశీలించి కమిటీ సభ్యులతో చర్చించారు. జాతరకు భక్తులకు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాతర కమిటీ చైర్మన్ ఆన్‌కార్ అశోక్, డైరెక్టర్లు మన్న చంద్రశేఖర్, వైనాల సాంబయ్య, మౌటం బాలాజీ, బండి రవి, రవీందర్ పాల్గొన్నారు

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఈనెల 21నుంచి 24వరకు జరుగనున్న సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా శుక్రవారం జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద జాతర వాల్‌పోస్టర్‌ను కమిటీ సభ్యులు, అధికారులు ఆవిష్కరించారు. అలాగే జాతరకు సంబంధించిన పనులను ముమ్మరం చేసినట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా జేసీబీ, డోజర్ సహాయంతో జాతర జరిగే ప్రాంగణాన్ని శుభ్రపరచడంతోపాటు మౌళిక సదుపాయాలు, మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు జాతర కమిటీ చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు. అలాగే ఎల్కతుర్తి మండలం దామెర గ్రామ శివారులో కొనసాగే సమ్మక్క–సారలమ్మ జాతర స్థలం పనులు కొనసాగుతున్నట్లు జాతర కమిటీ చైర్మన్ ఠాగూర్‌రామ్‌సింగ్ తెలిపారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ వీరేశం, ఎస్సై సాయిబాబు, ఎంపీఓ నాగరాజు, పంచాయతీకార్యదర్శి పూర్ణచందర్, కొలుగూరి రాజు, రవీందర్, సరోజన, గోపి, సమ్మయ్య, శ్రీనివాస్, వెంకన్న, లలిత, సాంబమూర్తి, వీరారెడ్డి, సదానందం, చల్లా రమణారెడ్డి, వేముల రజినివెంకన్న, వెంకటేశ్వర్లు, రవి, రాజు, సదయ్య, సమ్మయ్య, సురేందర్, భగవాన్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతులు వినియోగించుకోవాలి



ఐనవోలు : రైతులు పండించే పంటలను తరలించేందుకు నాబార్డు, సహాయ సోషల్ సర్వీస్‌సేవా సొసైటీ సహకారంతో అందించిన వాహనాన్ని వినియోగించుకోవాలని సీజీఎం సుశీల కోరారు. ఐనవోలు రైతు ఉత్పత్తి దారుల సంఘానికి నాబార్డు రూరల్ మార్ట్ పథకంలో భాగంగా అందించిన వాహనాన్ని శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. రైతులు పండించే వివిధ రకాల కూరగాయలు, పండ్లు, మార్కెట్‌కు సరఫరా చేసేందుకు ఈ వాహనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని రైతులకు ఈ సదుపాయం గురించి వివరించాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం, పత్తి, ఇతర పంటలను నేరుగా రైతు ఎంచుకున్న మార్కెట్‌కు తరలిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎంలు శ్వేతాసింగ్, బొల్లి శ్రీనివాసులు, డీడీఎం ఎల్ చంద్రశేఖర్, ఏజీఎం రవిచైతన్య, చందర్‌రావు, యాకూబ్, భిక్షపతి, రాజిరెడ్డి, రాజు, మోహన్, వెంకటరెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా నర్సింహా


నర్సింహా

పరకాల : మున్సిపల్ కమిషనర్‌గా కె.నర్సింహా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతముందు ఇక్కడ పనిచేసిన శేషాంజన్‌స్వామి కొత్తగూడెంకు బదిలీ కాగా ఆయన స్థానంలో జోగులాంబ గద్వాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న నర్సింహాను పరకాలకు బదిలీ చేశారు. నర్సింహాను సిబ్బంది స్వాగతించారు.

ఎస్‌హెచ్‌ఓగా రవిరాజు


రవిరాజు

పరకాల : వారం రోజుల క్రితం ఎస్‌హెచ్‌ఓ బాధ్యతలు చేపట్టిన అబ్బయ్య బదిలీ అయ్యారు. ఈ మేరకు ఎస్‌హెచ్‌ఓగా ఆత్మకూరు సీఐ రవిరాజును నియమిస్తూ సిటీ కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు రోజులుగా అబ్బయ్య బదిలీ అవుతున్నారని జోరుగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆయన బదిలీ కావడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

విశ్వకర్మ యోజనకు దరఖాస్తు చేసుకోవాలి


విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్న నోడల్ అధికారి రాజు

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని నోడల్ ఆఫీసర్ రాజు అన్నారు. వడ్రంగి, పడవల తయారీ, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, శిల్పకారులు, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు, తాపీ పనిచేసేవారు, బుట్ట చాప, చీపుర్లు నేసేవారు, బొమ్మల తయారీదారులు, నాయీబ్రాహ్మణులు, రజకులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. నోడల్ ఆఫీసర్లుగా పంచాయతీ కార్యదర్శులను నియమించినట్లు తెలిపారు. మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అనంతరం నోడల్ ఆఫీసర్లను సంప్రదించాలని తెలిపారు. అర్హులైన వారికి ఐడీకార్డు, సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణలో ప్రతి రోజు రూ. 500స్టైఫండ్ చెల్లిస్తారని, రూ. 15000 కిట్టు అందిస్తామన్నారు. మొదటి విడుతలో లక్ష రూపాయల రుణం, రెండో విడుతలో రెండు లక్షల రుణం, ఐదు శాతం వడ్డీతో ఇస్తారని తెలిపారు.

ఘనంగా గంగమ్మతల్లి బోనాలు


గంగమ్మతల్లి బోనాలు ఎత్తుకున్న యాదవ సంఘం మహిళలు

కమలాపూర్ : మండలంలోని గూడూరులో గంగమ్మతల్లి బోనాలను యాదవ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. యాదవసంఘం అధ్యక్షుడు పాక ఆలప్ప, ఉపాధ్యక్షులు భాషబోయిన రమేష్, భాషబోయిన మల్లికార్జున్, భాషబోయిన రాజేందర్‌తో పాటు పెద్దమనుషుల ఆధ్వర్యంలో భక్తులు గంగమ్మతల్లి బోనం, యాదవకుల ప్రతిమను ఎత్తి శోభాయాత్ర నిర్వహించారు. డీజే పాటలు, డప్పుచప్పుళ్లతో యాదవసంఘం ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఐ రంజిత్‌రావుకు సన్మానం

శాయంపేట : సీఐ రంజిత్‌రావును శుక్రవారం ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఉపసర్పంచ్ సుమన్, మాజీ ఎంపీటీసీ శంకరాచారి, పెద్దకోడెపాక మత్స్యపారిశ్రామిక సంఘం చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ రాజు, కార్యదర్శి నరేష్, డైరెక్టర్లు సురేష్, తిరుపతి, ఆనంద్, తిరుపతి మార్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎత్తు బంగారంతో మేడారం బాట



శాయంపేట : రెండేళ్లకోసారి జరిగే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క–సారలమ్మను దర్శించుకునేందుకు మండలంలోని భక్తులు మేడారం బాట పట్టారు. ఎత్తు బంగారం, చక్కరను స్థానికంగా ఉన్న కిరాణా షాపుల్లో కొనుగోలు చేసి మేడారంకు పయనమయ్యారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- డీఆర్‌డీఓ నాగపద్మజ


మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగపద్మజ

ఎల్కతుర్తి : వేసవికాలం దృష్ట్యా మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని డీఆర్‌డీఓ నాగపద్మజ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తాగునీటి సమస్యలున్న గ్రామాలను గుర్తించాలన్నారు. ఆ గ్రామాల్లో నీటి ఎద్దడి తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గ్రామాల్లో జరుగుతున్న ఈజీఎస్ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలన్నారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ కూలీ కల్పించాలని ఆదేశించారు. ఆమె వెంట ఏపీడీ శ్రీనివాస్‌రావు, ఎంపీఓ రవికుమార్, మండల స్పెషలాఫీసర్ నర్సిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్‌రెడ్డి ఉన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

- ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన


ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

శాయంపేట : రైతులు తమ వ్యవసాయ భూమిలోని మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేసిన అనంతరం వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన రైతులకు సూచించారు. మండలంలోని సూరంపేట రామాలయం ఆవరణలో శుక్రవారం పంటసాగుపై అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు నేలను ఆరోగ్యంగా కాపాడుకోవాలని, గ్రామంలోని ప్రతి రైతు పంట వ్యర్థాలను నేలలోనే కలియదున్ని నేల ఆకృతిని దెబ్బతీయకుండా తక్కువ దుక్కి పద్ధతిని పాటించాలన్నారు. గడ్డి మందును తిరస్కరించాలని, మల్చింగ్ పద్ధతి పాటించాలని, కొయ్యకాళ్లను కాల్చొద్దన్నారు. సేంద్రియ ఎరువులకి, జీవన ఎరువులకి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ పంట మార్పిడి చేయాలని అన్నారు. ప్రధాన పంటలతో పాటు అంతర పంటగా పప్పు దినుసులను సాగు చేయాలని, పచ్చిరొట్టె ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రసాయనిక ఎరువులను తగ్గించి, సహజ వనరులతో తయారు చేసుకునే కషాయాల వాడకాన్ని, సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. మహిళా సాధికారతలో భాగంగా ప్రజ్వల్ తరుపున మహిళా సంఘాలకు వర్మి కంపోస్ట్ బెడ్స్ అందించనున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ పంట క్షేత్రాలను రక్షించుకుందామని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. నవయుగ సొసైటీ డైరెక్టర్ మాధవరెడ్డి, రైతులు రాంరెడ్డి, రాజు, రమేష్, దేవేందర్, లక్ష్మణ్, యాదవ రాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో రాణించాలి


రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఎల్కతుర్తి : జిల్లాస్థాయి కబడ్డీ సబ్‌జూనియర్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునితారాణి సూచించారు. పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి ఎండీ. అఫ్రోజ్, 9వ తరగతి విద్యార్థినులు సాత్విక, వి.సౌజన్య రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16నుంచి 19వరకు సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలకు ఎంపికవడంపై పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి.సునీల్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఎం.సునితారాణి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయబృందం అభినందించింది.

ఆడపిల్లలను ఆత్మవిశ్వాసంతో పెంచాలి


ఆడపిల్లల తల్లులను సన్మానిస్తున్న సూపర్‌వైజర్ రాణి, తదితరులు

దామెర : తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను ఆత్మవిశ్వాసంతో పెంచాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి సూచించారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం మహిళా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో బేటీబచావో–బేటీపడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లల భృణ హత్యలను నివారించాలన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించి బాలురతో సమానంగా ఎదగాలని అన్నారు. చదువులో మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. అనంతరం సమాజానికి సందేశం ఇచ్చేందుకు ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను, వారి అత్తమామలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సంచార వైద్యశాల ద్వారా సేవలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఐనవోలు : రెడ్‌క్రాస్ సంచార వైద్యశాల ద్వారా భారత ప్రభుత్వ సహకారంతో వయోవృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ములుకలగూడెంలో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు రెడ్‌క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ ఆధ్వర్యంలో సంచార వాహన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. డాక్టర్లు కిషన్‌రావు, మదన్‌మోహన్‌రావు, ప్రత్యేకాధికారి రఘుపతిరెడ్డి, కార్యదర్శి అసిస్, కారోబార్ వెంకటస్వామి, రెడ్‌క్రాస్ సిబ్బంది శివకుమార్, ఉపేందర్, అనిల్, నరసింహచారి, పోషాలు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌తోనే దళితుల అభివృద్ధి

పరకాల : దళితులు నేడు రాజకీయాంగా, సామాజిక, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారంటే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పుణ్యామేనని దళిత సంఘం నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని స్వర్ణగార్డెన్‌లో శుక్రవారం దళితుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్, మొగిళి, దేవేందర్, రాజయ్య తదితరులు ప్రసంగించారు.